**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:111 | volume::1, Issue:111 | బుధవారం 19 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## కోటి మంది మహిళలకు సిరిసిల్ల చీరలు



- రెండు దశల్లో చీరల పంపిణీ...
- నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత...
- సిరిసిల్ల చేనేత కార్మికుల తయారీ...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

హైదరాబాద్ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం అమలుపై మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో పాటు ఉన్నతాధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టంగా సూచించారు. మహిళలకు నాణ్యమైన వస్త్రాలను అందించడం ద్వారా వారికి గౌరవాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయాల్సిన ఈ చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి, వారికి ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, చీరల ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, ఉత్పత్తికి అనుగుణంగా చీరల పంపిణీని రెండు దశల్లో చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ విధంగా పంపిణీ చేయడం ద్వారా సిరిసిల్ల కార్మికులకు పూర్తిస్థాయిలో పని కల్పించినట్లవుతుందని, లబ్ధిదారులకు కూడా నిరంతరాయంగా చీరలు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంపిణీ యొక్క తొలి దశలో, ఇందిరా గాంధీ జయంతి రోజు నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రెండవ దశలో పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఈ రెండు ముఖ్యమైన తేదీలను ఎంచుకోవడం ద్వారా పథకానికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం యోచిస్తోంది. నిర్ణీత లక్ష్యాలకు అనుగుణంగా పంపిణీని పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. చీరల పంపిణీలో నాణ్యత విషయంలో రాజీపడొద్దని, మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా, సాంకేతికను వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా జరిగేలా చూడాలని, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని, ఎక్కడా అవకతవకలు జరగడానికి వీలు లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సెక్రటేరియట్ నుంచి గ్రామీణ ప్రాంత మహిళలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడుతారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉన్న కలెక్టరేట్ల నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## మానవత్వం చాటి చూపిన ఆర్టీసీ డ్రైవర్



- **సూర్యాపేటలో చిన్నారిని ప్రేమగా చూసుకున్న డ్రైవర్‌కు ప్రశంసలు...**
- **తల్లి తిరిగివచ్చే వరకు శిశువుకు ఆలనాపాలన - బాధ్యతగల ఉద్యోగి ప్రతిభ...**
- **సేవ మాత్రమే కాదు-మనసున్న మనుషులు కూడా ఆర్టీసీ బలం...**
- **మంత్రి పొన్నం ప్రభాకర్...**

హైదరాబాద్ విధి నిర్వర్తనలోనే కాదు, మానవత్వంలోనూ ఆదర్శంగా నిలిచే ఆర్టీసీ సిబ్బందిలో మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట బస్టాండ్ వద్ద తన చిన్నారితో ప్రయాణిస్తున్న మహిళ వ్యక్తిగత అవసరాల కోసం బస్సు దిగగా, ఆ శిశువును చూసేందుకు ఎవరూ లేకపోయారు. ఈ పరిస్థితిని గమనించిన మనుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్, ఆ చిన్నారిని ప్రేమగా చూసుకుంటూ, జాగ్రత్తగా దగ్గర పెట్టుకుని తన మానవీయతను చాటుకున్నారు. శిశువును సురక్షితంగా కాపాడుతూ, తల్లి తిరిగి వచ్చే వరకు దాని పట్ల ఆప్యాయత చూపిన ఈ డ్రైవర్ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. తిరిగి వచ్చిన తల్లికి ఆ చిన్నారిని సంపూర్ణంగా సురక్షితంగా అప్పగించిన ఈ సంఘటన ప్రజలను అట్టడుగునుంచి హత్తుకుంటోంది. ఈ సంఘటనపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆ డ్రైవర్ సేవా భావాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. "ఆర్టీసీ అంటే కేవలం ప్రయాణ సేవ మాత్రమే కాదు%ౠ% మనసున్న మనుషుల తోటి సురక్షిత ప్రయాణం కూడా" అని ఆయన అన్నారు. డ్రైవర్ చేసిన ఈ మానవీయ చేష్ట ఆర్టీసీ ప్రతిష్ఠకు మరింత మెరుగులు దిద్దిందని ప్రశంసించారు. ప్రజలు, ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది అందరూ ఈ ఘటనను హృదయపూర్వకంగా స్మరిస్తూ, ఇటువంటి మానవీయ సేవలు సమాజంలో ఇంకా ఉన్నాయని గర్వంగా పేర్కొంటున్నారు.

## జాతీయ నీటి అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆరో జాతీయ నీటి అవార్డులు మరియు జల్ సంచయ్%-%జన్ భాగిదారి అవార్డులను ప్రదానం చేశారు. నీటి సంరక్షణ, సమర్థ వినియోగం, సమాజ భాగస్వామ్యంతో నిర్వహణలో ప్రతిభ కనబరిచిన రాష్ట్రాలు, సంస్థలు, వ్యక్తులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్రపతి ముర్ము, నీటి వనరులు దేశ జనాభాకు సరిపడేంతగా లేవని, అందుకే నీటిని సమర్థవంతంగా వినియోగించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, వేగవంతమైన పట్టణీకరణ, వాతావరణ మార్పులు కలిసి నీటి భద్రతను సవాలు చేస్తున్నాయని ఆమె తెలిపారు. నీటి నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి సంచయానికి ప్రభుత్వంతో పాటు ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. సమాజం, ప్రభుత్వం కలిసి పనిచేసినప్పుడే నీటి అత్యవసరతను అధిగమించగలమని ఆమె అభిప్రాయపడ్డారు. జలవనరుల పరిరక్షణలో సమగ్ర దృక్పథం అవసరమని, ఇందులో గ్రామీణ సంస్థలు, పాఠశాలలు, స్థానిక సంస్థలు, యువత కూడా భాగస్వామ్యం కావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. జాతీయ నీటి అవార్డులు, జల్ సంచయ్ జన్ భాగిదారి అవార్డులు నీటి సంరక్షణలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్న వారిని ప్రోత్సహించే వేదికగా నిలుస్తున్నాయని అధికారులు తెలిపారు.

## సనాతన ధర్మంపై తన వైఖరిని స్పష్టం చేసిన బండి సంజయ్




హైదరాబాద్ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ హిందుత్వ, సనాతన ధర్మంపై తన దృఢమైన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. సనాతన ధర్మం మన నాగరికతకు మూలస్తంభమని, దానిపై గర్వంతో మాట్లాడటంలో ఎలాంటి సంకోచం లేదని ఆయన పేర్కొన్నారు. సనాతన విలువలను కాపాడటానికి తాను ఎలాంటి ఒత్తిడికీ, విమర్శకులకీ వెనక్కి తగ్గబోనని బండి సంజయ్ తెలిపారు. "మన పెద్ద బలం మన సంస్కృతి%ౠ% మన సనాతన ధర్మం. దీనిపై నేను గర్వంగా మాట్లాడుతాను. ఎవరైనా ప్రశ్నించినా, ఒత్తిడి తీసుకురావాలనుకున్నాదానిని తగ్గించను" అని వ్యాఖ్యానించారు. పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడులను గుర్తుచేసిన బండి సంజయ్, ఈ ఘటనలు మన నాగరికతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని అన్నారు. పొరుగు దేశాల్లో జరుగుతున్న పరిస్థితులను చూస్తే నాగరికత విలువలను రక్షించాల్సిన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ప్రతి హిందువు సనాతన ధర్మంపై గర్వంగా నిలబడాలని, మన సంస్కృతిని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండకూడదని బండి సంజయ్ పిలుపునిచ్చారు. మన మూలాలను రక్షించుకోవడం దేశ భవిష్యత్తు కోసం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బండి సంజయ్ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ముంచుకొస్తున్న అల్పపీడనం

- రెండు రాష్ట్రాలకు వాతావరణ హెచ్చరిక...
- ఏపీకి వాన గండం.. తెలంగాణలో చలి పంజా...
- సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు...



ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణ పరిస్థితి కొనసాగుతోంది. ఒక వైపు చలి తీవ్రత గజగజ వణికిస్తుంటే, మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో మంగళవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రకాశం, అనంతపురం, అన్నమయ్య, సత్యసాయి, కడప, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు, నవంబర్ 21వ తేదీన బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మరో నాలుగు రోజుల పాటు ఓ మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇప్పటికే మంగళవారం ఉదయం నుంచి తిరుమల, తిరుచానూరులో భారీ వర్షం కురుస్తుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అల్పపీడన వర్షాల కారణంగా ఏపీలో కొన్ని ప్రాంతాల్లో చలి మరియు వానల మిశ్రమ వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ఇక తెలంగాణ విషయానికొస్తే, రాష్ట్రంలో చలి పంజా విసురుతోంది. కనిష్ట ఉష్ణోగ్రత రికార్డు స్థాయిలో 7 డిగ్రీలకు పడిపోయింది. భారతదేశం అంతటా చలిగాలులు, వర్షపాతం హెచ్చరికలను జారీ చేసిన ఐఎండీ, నవంబర్ 18 నుంచి 20 తేదీల మధ్య పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, విదర్భలోని కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. సంగారెడ్డి, కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్‌లో 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్‌లలో 8 డిగ్రీలు, భూపాలపల్లిలో 9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, నిర్మల్, మెదక్, నిజామాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో చలిగాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 4 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. దీనికితోడు, ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. అల్లూరి జిల్లా మినుములూరులో అత్యల్పంగా 6 డిగ్రీలు, అరకులో 7.3, పాడేరులో 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై, దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఈ విపరీత వాతావరణ మార్పుల నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు మరియు పిల్లలు చలి నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలో అల్పపీడనం కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరియు రైతులు కూడా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రాబోయే నాలుగు రోజులు వాతావరణ పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో వేచి చూడాలి.

# అల్వాల్ పోలీసులు చైన్ స్నాచింగ్ కేసును ఛేదించారు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నవంబర్ 18 మన వార్త:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ కేసును సైబరాబాద్ పోలీసులు వేగంగా ఛేదించారు. మచ్చ బొల్లారం ఎంహెచ్ఆర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం వద్ద మహిళ గొలుసును లాగేసి పారిపోయిన నిందితుడిని అల్వాల్ పోలీసులు నవంబర్ 17న అల్వాల్ హైటెన్షన్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు. అనంతరం మేడ్చల్ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. 1. జైది మల్లికార్జున్ రెడ్డి, ముప్కల్ నిజామాబాద్ 2. బొంథ నవతేజ,నాని, ఆంకాపూర్, నిజామాబాద్ ఈ ఇద్దరు మహిళలు ఒంటరిగా నడుస్తున్న సమయంలో చేరుకొని భయపెట్టి బంగారు ఆభరణాలు లాగేసి పారిపోవడం తమ పద్ధతి అని విచారణలో అంగీకరించారు. 1147/2025, సెక్షన్ 379, 409(4), ఐపీసీనిందితుల్లో మల్లికార్జున్ రెడ్డికి నిర్మల్ టౌన్ పీస్, ముప్కల్ పీస్ లో గత చైన్ స్నాచింగ్ కేసుల చరిత్ర ఉంది. నవంబర్ 9న మహిళ ఒకరి గొలుసు(25 గ్రాములు) లాగేసి స్ప్లెండర్ బైక్‌పై పారిపోయారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కదలికలు గుర్తించిన ప్రత్యేక పోలీసు బృందాలు, నవంబర్ 17 ఉదయం 10:45 గంటలకు నిందితులను పట్టుకోవడంలో విజయం సాధించాయి. సీజ్ చేసిన వస్తువులు బంగారు గొలుసు21 గ్రాములు,బంగారు పుసలతాడు 5 గ్రాములు,హోండా షైన్ మోటార్‌సైకిల్,వివో స్మార్ట్‌ఫోన్లు రెండు ఈ కేసు ఛేదనలో డిసిపి ఎన్. కోటి రెడ్డి,ఏసిపి బాలగంగి రెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రసన్నత్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జి. తిమ్మప్ప, సిసిఎస్ ఇన్స్పెక్టర్ దిలీప్ నాయుడు కీలక పాత్ర పోషించారు. కేసు నిర్ధారణలో బృందం చూపిన శ్రద్ధకు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలి

**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**–రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో ఆకస్మిక తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 18** ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీ



దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్మ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వైద్య సేవలకు వచ్చిన రోగులతో మాట్లాడారు. ఏ ఏ పరీక్షలు చేశారు? వైద్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇక్కడ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**కొడిమ్యాల:నవంబర్ 18 మన వార్త ప్రతినిధి** ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్



ప్రమోద్ కుమార్ కొడిమ్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ రూమ్ లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందులను ఎక్స్పైరీ డేట్ చూసుకుంటూ పేషెంట్స్ కి ఇవ్వవలెనని తెలిపారు. తర్వాత ఇమ్మ్యునైజేషన్ గదిని పరిశీలించారు. పిల్లలకు ఇచ్చే టీకాలను సరైన టెంపరేచర్ నందు భద్రపరచవలనని సూచించారు. ల్యాబ్ ను పరిశీలించి పేషెంట్స్ కి అవసరమైన రక్త పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వవలెనని చెప్పారు. మాదకద్రవ్యాలు వాడడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, జీవితాలు కోల్పోతారని, కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని జరిగే అనర్థాల గురించి ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పిస్తూ సిబ్బంది మరియు ప్రజల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ గారితో పాటు జిల్లా ఇమ్మ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ గారు, మండల వైద్య అధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, డిపిఓ (ఎన్సిడి) రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్, సత్యప్రసాద్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజానికై ప్రతిజ్ఞ



**రామాయంపేట నవంబర్ 18( మన వార్త ప్రతినిధి)**
మెదక్ జిల్లా రామాయంపేటలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజానికి తీవ్ర హాని కలగడంతో పాటు ఆర్థికపరంగా కుటుంబాలని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల యువకులు డ్రగ్స్ బారిన పడుతుండడంతో చదువుపై ఏకాగ్రతను కోల్పోయి బానిసలవుతున్నారన్నారు. డ్రగ్స్ వినియోగం దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుండడంతో ప్రభుత్వాలు డ్రగ్స్ నిర్మూలన దిశగా తీవ్ర కృషి చేస్తున్నాయన్నారు. విద్యార్థి దశ నుండి ఇటువంటి విషయాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా వారిని చెడు వ్యసనాలకు దూరంగా ఉంచొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు అంగన్వాడీలు జమున, దేవలక్ష్మి, ఆశా వర్కర్లు పద్మ, అనిత, నాగలక్ష్మి, పద్మ, లు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**–పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి..**
**–కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్..**
**–వేములవాడ ఏరియా ఆసుపత్రికి సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షలు విలువైన పరికరాలు అందజేత, ప్రారంభం..**
**–హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 18**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైతేర్మి మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్ టీ హెడ్ లైట్, సిరంజి పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరాటస్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయ్, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు వల్లభాయ్ పటేల్ విశేష కృషి




**–రాబోయే తరాల్లో ఇదే స్ఫూర్తి కొనసాగాలి..**
**–అన్ని రంగాల్లో దేశ అభివృద్ధి..**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 18**
దేశ ఐక్యతకు మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొనిలి యూనిటీ మార్చ్, నషా ముక్త్ భారత్ కార్యక్రమం చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద, కొత్త చెరువు వద్ద జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు. ముందుగా మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ,విద్యాలయాల విద్యార్థులు, ఎన్ సీ సీ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో కొత్త చెరువు వద్దకు యూనిటీ మార్చ్ లో భాగంగా తరలివెళ్లారు. కొత్త చెరువు పార్కులో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమం వద్ద నషా ముక్త్ భారత్ పై సిరిసిల్ల మెడికల్ కాలేజీ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 500 లకు పైగా ఉన్న సంస్థానలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసి, దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. నిజాం ప్రాంతాన్ని దేశంలో కలిపారని గుర్తు చేశారు. పటేల్ స్ఫూర్తితో యువత దేశ ఐక్యతకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వికసిత్ భారత్ – 2047 లో భాగంగా అన్ని రంగాలను ప్రధాని వృద్ధిలోకి తీసుకువెళ్తున్నారని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు. దేశంలో 5కోట్ల 70 లక్షల మంది డ్రగ్స్ బారిన పడి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. వైద్య కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఏమీ కావాలో తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫ్లాష్ మాబ్ ద్వారా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్ వై కే కో ఆర్డినేటర్ రాంబాబు, డీవైఎస్ఓ రాందాస్, డీఐఈఓ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన యువజన కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శికుంజా సూర్య



**–మృతుల కుటుంబాలను పరామర్శించిన సూర్య...**
**–బాధిత కుటుంబాలను పరామర్శించి,భరోసాను అందించారు...**

**ములుగు జిల్లా నవంబర్18 మన వార్తా ప్రతినిధి**
ములుగు జిల్లాలోని,మండల కేంద్రంలోని,రాయినిగూడెం(కొత్తూర్)గ్రామ మాజీ సర్పంచ్-కల్తీ.నమ్మయ్య మరణించగా,వారి పార్థివదేహానికి పూలమాలవేసి,నివాళులు అర్పించారు. మరియు ఇటీవలకాలంలో కన్నాయిగూడెం గ్రామానికి చెందిన దనుసరి.సమ్మక్క మరణించగావారి కుటుంబసభ్యులను పరామర్శించి,వారికి ఆర్థికసాయం అందించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా/నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,ములుగు మండల అధ్యక్షులు-చాంద్ పాషా,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-నల్లెల.భరత్ కుమార్,జిల్లా యూత్ కార్యదర్శి-నేపాల్ రావు,మండల యూత్ అధ్యక్షులు-కుక్కల.నాగరాజు,యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.మధు,జిల్లా యూత్ నాయకులు-అప్పిడి.మహిపాల్ రెడ్డి,మేకల.రాజేష్,తిరుపతి(మొండయ్య)మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమతగ్నిల 26వ కల్యాణం

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని ముని 26వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు భువనగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం మాజీ ఎంపీపీ ఆలయ చైర్మన్ తోటకూర



వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తుల సారధ్యంలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం అమ్మవారికి వడిబియ్యం పోయుట , అమ్మవారి పటాలు తొక్కుట వంటి కార్యక్రమాలకు భువనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు శివసత్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ..కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో గత 26 సంవత్సరాలుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని , అందులో భాగంగా ఎల్లమ్మ తల్లి 26వ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అధికార పార్టీ నాయకులు , బిఆర్ఎస్ నాయకులు , సిపిఐ సిపిఎం నాయకులు హాజరయ్యారు. ఈ దేవాలయ అభివృద్ధికి మా తండ్రి తోటకూర బాలకృష్ణ యాదవ్ సతిమణి పోచమ్మ గార్ల సాయశక్తుల కృషి చేశారని తెలిపారు. తేదీ 17 నవంబర్ రోజు మహాగణపతి పూజ , తేదీ 18 నవంబర్ మంగళవారం కళ్యాణం బుధవారం రోజు మారు బోనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం హైదరాబాద్ దమ్మాయిగూడ వాస్తవ్యులు దూష సాయినాథ్ కుటుంబ సభ్యులు వారి కుమారుడు జన్మ దినాన్ని పురస్కరించుకుని మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు జరిగిన అమ్మవారి కల్యాణ మహోత్సవానికి భువనగిరి , ఆలేరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు హాజరై అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేసిన జూనియర్ కళాశాల విద్యార్థులు




**చిన్న శంకరంపేట నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి )**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్య నిర్మూలన కోసం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎక్కడైనా ఎవరైనా గంజాయి కల్తీకల్లు డ్రగ్స్ అమ్ముతున్నట్లు సేవిస్తున్నట్లు తెలిసే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే 100 నంబర్ కు డయల్ చేయాలని సూచించారు, విద్యార్థులు ఆన్లైన్ గేమ్లకు కానీ ఇతరత్రా మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తో పాటు సూపర్వైజర్లు సంధ్య అంజమ్మ తోపాటు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగు ముఖ్యం కాదు. ఉన్న రోడ్లను విస్తరించండి

**–బిజెపి మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి...**




**మధిర, నవంబర్18( మన వార్త)** ఔటర్ రింగ్ పేరుతో చిన్న సన్నకారు రైతుల పొలాలు తీసుకోవడం సరికాదు. అభివృద్ధి అంటే ఉన్న రోడ్లను విస్తరించి గ్రామాలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తే సరిపోతుంది. మాటూరు క్రాస్ రోడ్ నుండి గోసవీడు వరకు,రాయపట్నం నుండి ఇల్లూరు వరకు,దెందుకూరు నుండి ఖమ్మంపాడు చిలుకూరు వరకు ఉన్న రోడ్లు ఇరుకుగా రోడ్లలో వెడల్పుగా చేస్తే మంచిదని, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి కానీ ఔటర్ రింగ్ పేరుతో పొలాలలో రోడ్లు వేసిన ఉపయోగం ఉండదు. ఇప్పటికే అమరావతి నాగపూర్ రోడ్డు కోసం రైతుల పొలాలు తీసుకోబడ్డాయి. మళ్లీ రోడ్ల కోసం ఉన్న ఎకరం అర ఎకరం భూమి ఉన్న రైతుల పొట్ట కొట్టడం సబబు కాదు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి మండల రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము.

## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం



**నిజాంపేట నవంబర్ 18( మన వార్త ప్రతినిధి)**
నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణ ప్రదేశంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్,కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ఈ రోజే కాకుండా నిరంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాదాన్ని అందించాలనే సంకల్పంతో ముందుకెళ్తామన్నారు. ఆ అయ్యప్ప స్వామి కృప మాపై ఉండాలని స్వామివారి అనుగ్రహం అయ్యప్ప ఆలయం నిర్మించేందుకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు స్వాములపై ఉండాలని వేడుకున్నారు. అలాగే అయ్యప్ప స్వామి మాల దారణ ధరించిన స్వాములకు హైవే వెంబడి వెళ్లే స్వాములకు ప్రతిరోజు అన్నదాన ప్రసాదం అందించేలా స్వామివారి శక్తి కల్పించాలని ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప మణికంఠ స్వామిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు వీరమల్లు బాలయ్య,జీడి యాద గౌడ్,నవీన్ రెడ్డి,దేశెట్టి సిద్ధ రాములు,నాయిని వెంకటేశం,రామచంద్రం,బాల్ రెడ్డి,వినోద్,బిక్షపతిగౌడ్, రమణ,ప్రణయ్ గౌడ్, ధనంజయ,నరేష్ గౌడ్, తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపి గౌడ్,మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**కల్వకుర్తి.నవంబర్ 17 మన వార్త ప్రతినిధి**
కడ్తాల్ మండలంలోని ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయంఅందించారు. మండలంలోని కొండ్రిగాని బోర్డు తండ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండు తండా గ్రామానికి చెందిన సభావట్ పీప్లి, మక్త మాదారం గ్రామపంచాయతీ చెందిన ఎండి జహీరా బేగం కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 10,000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం బీసీ మండల అధ్యక్షుడు పిప్పల వెంకటేష్ తండ్రి సోమవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అమంగల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన సాయిలు నరసింహ మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ పాండు నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు కృష్ణయ్య మహేష్ జలీల్ రాములు నాయక్ సత్యనారాయణ రాజు గణేష్ వెంకటేష్ సక్రు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో బోరు మంజూరు...

**రాజన్న సిరిసిల్ల, వార్త నవంబర్ 18**
రాజన్న సిరివెళ్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పోతుగల్ రోడ్ లో గల స్థానిక జంగమయ్య



శివాలయం ఆలయం దగ్గర గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నిధులతో మంజూరైన బోర్ మోటర్ వేయించడం జరిగింది ఈ సందర్భంగా జంగమయ్య శివాలయ కమిటీ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, చిట్నేని శ్రీనివాస్ రావు మీసా శంకర్, మాజీ ఎంపీటీసీ కమిటీకారి పద్మ, బుర్ర శ్రీనివాస్, వరి వెంకటేష్ మరియు ఆలయ చైర్మన్ కొండ యాదగిరి,వైస్ చైర్మన్ బండి శ్రీనివాస్, అవధూత శేఖర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం




**వాజేడు నవంబర్ 18 మనవార్త** మంగళవారం రోజున వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరాల సందర్భంగా మాదక ద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు,స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లఖీస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్య శాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని,సమాజానికి హాని కలిగించే డ్రగ్స్ వ్యక్తులకు,కుటుంబాలకు,సమాజానికి,దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని,కల్తీ కల్లు,గంజాయి, అల్ప్రాజోలం డైజోఫాం లాంటి డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ప్రాణ హాని కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, ఎ.వెంకట రమణ,రంగు ఆనంద్, పోరిక రవి కుమార్,బొగ్గం కుమార్ బాబు,తెల్లం రాజ్యలక్ష్మి,షిండే రాజేష్,కోకిల శ్రీరంగం, జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాల విద్యార్థుల వస్తువులు, పరికరాలకు టెండర్లు



**–ఖరారు చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 18** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు అందించేందుకు వస్తువులు, పరికరాల కోసం టెండర్లు పిలువగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో మంగళవారం ఓపెన్ చేశారు. విద్యార్థులకు అందించేందుకు జామెట్రీ బాక్స్, స్కేల్, వరల్డ్ మ్యాప్, వాటర్ బాటిల్, ఆల్ ఇన్ వన్ బుక్స్, స్టడీ చైర్, దుప్పట్లు, మెత్తలు, సీసీ కెమెరాలు, రగ్గులు, మొదలైన వస్తువుల కోసం టెండర్లు ఆహ్వానించి, అట్టి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వస్తువుల నాణ్యతను పరిశీలించి, వాటి ధరను ఫైనల్ చేశారు. వారంలోగా ఆయా వస్తువులు అందించాలని, వాటి నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, నాణ్యత కమిటీ సభ్యులు హనుమంతు, స్వప్న, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హెచ్డబ్ల్యూఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో భద్రాద్రికొత్తగూడెంకు సీఎం రాక.కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి



**–సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18( మనవార్త ప్రతినిధి )**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారుపకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తాననిపేర్కొన్నారు. డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారుమంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకునితెలియజేస్తాననిసూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలనిసూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రితుమ్మలతెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతోనిర్మించారు. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యారంగంజాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రితుమ్మలపేర్కొన్నారు. మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్ మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు. యువతకు ఉపాధి జిల్లాకు అభివృద్ధివర్సిటీ. ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాలో నషా ముక్త్ భారత్అభియాన్ కార్యక్రమం

**–మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేసిన సిబ్బంది..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం



జరుగుతున్న పోరాటంలో తాము క్రియాశీలక భాగస్వాములు అవుతామని, డ్రగ్స్‌కు దూరంగా నిలిచి మత్తు పదార్థాల రహిత జీవనశైలిను అనుసరిస్తామని ప్రతిజ్ఞ వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల్లో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు జాగృతి కల్పించడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, నిల్వ లేదా అక్రమ రవాణా వంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, సుదర్శన్ సూపరింటెండెంట్, మోహన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సదస్సుకు దూదేకుల నూర్బాష మద్దతు

**జమ్మికుంట, నవంబర్ 18( మన వార్త ప్రతినిధి):**నేడు ఇందిరానగర్ లోనీ దినేష్ కన్వెన్షన్ లో జరగనున్న బీసీ హక్కులు బీసీ లకే దక్కాలి, బీసీ రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సుకు దూదేకుల నూర్బాష మద్దతు తెలుపుతున్నట్లు జమ్మికుంట మండల అధ్యక్షుడు మహమ్మద్ బందే అలీ ఆధ్వర్యంలో గుల్జార్ మస్జిద్ ( జామ మస్జిద్ ) అధ్యక్షుడు హుస్సేన్ పోస్టర్ ఆవిష్కరించారు. అన్ని వర్గాల బీసీ లందరూ హాజరై విజయవంతం చేయాలని దూదేకుల నూర్బాష జమ్మికుంట మండల అధ్యక్షుడు మహమ్మద్ బందే అలీ పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును యువతి యువకులు , మహిళలు, విద్యార్థులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ రిజర్వేషన్ బీసీ– ఏ, బీ, ఇ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సుకు రిటైర్డ్ కలెక్టర్ అధికారి 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి చిరంజీవిలు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ మనోహర్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేశం హాజరు కానున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీలలో ఏ,బి,సి,డి ఈ వర్గీకరణ విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో, అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యము ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ జహీరుల్ ఖాద్రి , వహీద్ , అక్బర్, అలి%శీ%, అష్రఫ్, సజ్జద్ మహమ్మద్, రషీద్ , వీ ఆర్ చారి, స్టార్ మొబైల్స్ ఫక్రోద్దీన్, షరీఫ్, అరీఫ్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## వడియారం చెరువులో మొసళ్ల భయం...

**-హెచ్చరిక బోర్డు ఏర్పాటు..**


**చేగుంట నవంబర్ 18( మన వార్త ప్రతినిధి)**

చేగుంట మండలం వడియారం చెరువులో ఇటీవల మొసళ్ళు కనిపించడంతో ఫారెస్ట్ అధికారులు



మంగళవారం చేరువును సందర్శించారు. ఫారెస్ట్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి కలిసి మొసళు ్ళ ఉన్నందున ఎవ్వరు కూడా చెరువు నీటి వద్దకు రావద్దని చెరువుగట్టున హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, బీట్ ఆఫీసర్ రవి, చెరువును పరిశీలించి చెరువులో మొసళ్ళు ఉన్నందున చుట్టుపక్కల రైతులు ఇతరులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు. చెరువులో మొసళ్ళు పట్టే విధంగా సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఫారెస్ట్ అధికారుల తెలిపారు. ఈ పరిశీలనలో గ్రామ నాయకులు ,గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## సెస్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల సోదాలు...



**-పలు రికార్డులు తనిఖీ ..**

**రాజన్న సిరిసిల్ల , మన వార్త నవంబర్ 18**

జిల్లా కేంద్రంలోని సహకార విద్యుత్ సరఫరా సంఘం సెస్ కార్యాలయంలో విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సెస్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ రికార్డులు, దస్త్రాలను వారు స్వాధీనం చేసుకుని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ దాడులలో విజిలెన్స్ సి.ఐ. అనిల్ కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న అభ్యర్థి



**మధిర, నవంబర్18( మన వార్త ):**తెలంగాణ బార్ కౌన్సిల్ కు 31/01/2026 న జరగబోయే ఎన్నికలలో పోటీచేస్తున్న సీనియర్ న్యాయవాది సి .దామోదర రెడ్డి ఈరోజు మధిర బార్ అసోసియేషన్ కు వచ్చి మధిర న్యాయవాదులందరూ తొలి ప్రాధాన్యత ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ న్యాయవాదుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, న్యాయవాదులపై తరచూ జరుగుతున్న దాడుల నేపథ్యంలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం తీసుకు రావడానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి పుల్లారావు మాట్లాడుతూ తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సి.దామోదర రెడ్డి గారి ఘన విజయం కోసం మనం అందరం కలిసికట్టుగా కృషి చేయాలి. న్యాయవాదుల అభ్యున్నతి, బార్ సంఘాల అభివృద్ధి, న్యాయ వ్యవస్థలో మరింత పారదర్శకత కోసం ఆయన విజయం చాలా కీలకం.మన ఓటు మన బాధ్యత. దామోదర రెడ్డి గారిని విజేతగా నిలపడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సుంకు మోహనదాస్, తుములూరి కృష్ణారావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు,చావలి రామరాజు,కావూరి రమేష్, నెల్లూరి రవి, భైరవబోట్ల శ్రీనివాసరావు, కోట జ్ఞానేష్, ఎం సతీష్, గంధం శ్రీనివాస్, పుట్ట శ్రీనివాస్, తాళ్ళూరి వెంకటరావు, కోట రమేష్, బి రమణ,వి మాధురి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డ గీత కార్మికుడు పొన్నం మొగిలి



**కమలాపూర్ నవంబర్ 18 మన వార్త ప్రతినిధి**

కమలాపూర్ మండల పరిధిలోని శనిగరం గ్రామంలో గీతా కార్మికుడు పొన్నం మొగిలి తన గీతా కార్మిక వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడం జరిగిందని వెంటనే అక్కడ ఉన్న తన తోటి గీతా కార్మికులు అతనిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారని గ్రామస్తులు తెలిపారు. గీత కార్మిక వృత్తి చేసుకునే తనకి ఇలా జరగడంతో తన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. కావున ప్రభుత్వం నుండి తన కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని అతని కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామం లో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**చేగుంట నవంబర్ 18( మన వార్త ప్రతినిధి)**

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో తెలంగాణ ఆయుష్మాన్ మాదక ద్రవ్యాల నిరోధక





ప్రతిజ్ఞ చేశారు, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు కృషి చేయాలని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా నిల్వ చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుపాలని, డ్రగ్స్ రహిత సమాజ కొరకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో బాగా కావాలని అధికారుల యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, యోగ టీచర్, హోమియోపతి డాక్టర్, మరియు అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18 (మన వార్తా ప్రతినిధి )**భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు,పోక్సో చట్టం,సోషల్ మీడియా/మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు,పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రాముఖ్యతను ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( ఐ డి ఓ సి )నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై అరుణ వివరించారు.అదేవిధంగా భరోసా బృందానికి చెందిన కో-ఆర్డినేటర్ రేణుక,లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష సభ్యులుఅంబికా,రమాదేవి,మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూష లు తమ తమ బాధ్యతలు వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డా.ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అనూరాధ,మహిళ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు మరియు సిబ్బంది,సఖిసిబ్బంది,మహిళాసాధికరికతకేంద్రంసిబ్బంది,ఆశావర్కర్లు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు,మొత్తం 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి..

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, నవంబర్ 18( మన వార్త ప్రతినిధి):**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై



మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. నేను డ్రగ్స్ కు దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపల్లిలోని మార్కెట్ కమిటీ స్థలం, షటర్ల టెండర్ల ప్రక్రియపై కీలక చర్చ

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం...**

**వేములవాడ నవంబర్ 18 (మన వార్త ప్రతినిధి)**వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, విస్తరణ లక్ష్యంగా మార్కెట్ కమిటీ



చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన మంగళవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు కీలక అంశాలపై చర్చించి, అభివృద్ధి దిశగా తీర్మానాలు చేశారు. ?వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన నూతన కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని చైర్మన్ రొండి రాజు డైరెక్టర్ల ముందు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ మండలంలోని మర్రిపల్లిలో 12 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటీకి స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ నిర్మాణం పూర్తి కావాలని, తద్వారా స్థానిక రైతాంగానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్ను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ అన్నారు. ?నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయితే, వేములవాడ ప్రాంత రైతాంగానికి అనేక సేవలు, మెరుగైన సౌకర్యాలు లభించే అవకాశం ఉందని రొండి రాజు వ్యాఖ్యానించారు. ఇది రైతులకు తమ ఉత్పత్తులను విక్రయించడానికి మరింత అనుకూలమైన వేదికగా మారుతుందని, తద్వారా వారు మెరుగైన ధరలను పొందేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ?ఈ సమావేశంలో చర్చించిన మరో ముఖ్యమైన అంశం %-% కోరుట్ల బస్టాండ్లో మార్కెట్ కమిటీకి చెందిన మూడు షటర్ల కాల పరిమితి ముగుస్తుండటంతో, వాటిని తిరిగి లీజుకి ఇచ్చేందుకు టెండర్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం ద్వారా కమిటీకి సంబంధించిన ఆస్తుల నిర్వహణ, ఆదాయ వనరులను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రత్యేక సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని, వేములవాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తమ వంతు సహకారం అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

## ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడల వేడుక ఘనంగా ప్రారంభం

**భద్రాచలం. నవంబర్ 18. (మన వార్త ప్రతినిధి )**ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి గిరిజన సంక్షేమ అధికారి జి.అశోక్ అధ్యక్షత వహించగా, గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, భద్రాచలం ప్రజాప్రతినిధి చల్ల వెంకట్రావు, ఆశ్వరావుపేట ప్రజాప్రతినిధి జారి ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ గిరిజన పాఠశాలల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం నూతన క్రీడలైన సాఫ్ట్బాల్,



ఫుట్బాల్, వెయిట్ లిఫ్టింగ్ బరువెత్తుగత్తె వంటి విభాగాలను ఎంపిక చేసిన ఆశ్రమ పాఠశాలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతులను గుర్తించి రాష్ట్ర స్థాయి సాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు భవిష్యత్తులో దేశస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు పాఠశాల దశ నుంచే క్రీడా సాధనను బలపెంచాలని సూచించారు.ఆశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని, శరీరానికి శక్తిని ఇస్తాయని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి అన్నారు. అనంతరం అతిథులు. బాలక్రీడలను, సంప్రదాయ విలువిద్యా క్రీడలను ప్రారంభించారు. ఖమ్మం, వైరా, దుమ్ముగూడెం, మణుగూరు, పాల్వంచ, దమ్మపేట,ఇల్లందు 7జోన్ల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డిడి విజయలక్ష్మి, క్రీడా అధికారి బొల్లి గోపాలరావు, దమ్మపేట ఎ టి డి ఓ చంద్రమోహన్,ఇల్లందు ఎటిడిఓ మరియు జిసిడిఓ మంగతాయారు,ఏ ఎస్ ఓ లు కోమరం వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, శంకర్ ,సీనియర్ పి డి లు బుగ్గ వెంకటేశ్వర్లు,ఏ.శ్రీనగేశ్, బాలసుబ్రమణ్యం,హరికృష్ణ, సైదులు, నరసయ్య, వీరాంజి, హర్షా, సక్రాం, ప్రసాద్, మోతిలాల్,పిఈటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపిన 15 మందికి రూ.27 వేల జరిమానా...




**-ఎస్సై సిరిసిల్ల అశోక్ హెచ్చరిక: "కఠిన చర్య తప్పవు"...**

**ఇల్లంతకుంట,నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 15 మంది పట్టుబడ్డారని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం,నిందితుల్ని మంగళవారం కోర్టుకు హాజరుచేసిన కానిస్టేబుళ్లు తిరుపతి,జీవన్.వాటి కేసులు రెండవ తరగతి మెజిస్ట్రేట్ జయశ్రీ ముందు ప్రవేశపెట్టగా వీరిలో 12 మందికి ఒక్కోరూ వెయ్యి రూపాయల చొప్పున,ముగ్గురికి ఐదు వేల రూపాయల చొప్పున జరిమానా విధించబడింది.మొత్తం రూ. 27,000 వసూలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ తాగి వాహనం నడపడం కేవలం మీ ప్రాణాలకే కాదు,రోడ్డుపై ఉన్న ఇతరుల ప్రాణాలకు కూడా పెద్ద ముప్పు.ఇది నేరానికి సమానం. ఇప్పటి వరకు ఎన్నో ప్రమాదాలు జరిగాయి%ొ%ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలయ్యాయి.ఒక క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుంది..అని అన్నారు.అలాగే,హెల్మెట్ లేకుండా వెళ్ళడం,వాహన పత్రాలు లేకుండా నడపడం,మైనర్ పిల్లలకు వాహనం అప్పగించడం వంటి ఉల్లంఘనలపై కూడా కఠిన చర్యలు కొనసాగుతామని,మండలంలో ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని పట్టుబడిన నిందితులకు చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సూచించారు.

## గ్రామ పాఠశాలకు బోరు నిధులపై బండి సంజయ్ కి వినతి



**ఇల్లంతకుంట,నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి )**

ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలో గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాగునీరు సమస్య ఉన్నందున,బోరు నిధులు మంజూరు చేయాలని గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు రాజు అలియాస్ శ్రీశైలం యాదవ్ మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ బీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయగా బండి సంజయ్ వెంటనే స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ బిజెపి కార్యకర్తలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాచారం బండి మల్లేష్ యాదవ్,వెల్జిపూర్ తిరుపతి యాదవ్,తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పత్తి కొనుగోళ్లు పునఃప్రాంభం....



**-సమ్మె విరమణ...**

**జమ్మికుంట, నవంబర్ 18( మన వార్త ప్రతినిధి):**

సీసీఐ నిబంధనలకు వ్యతిరేకంగా జిన్నింగ్ మిల్లుల యజమానులు,ట్రేడర్లు బంధు కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే,అందుకుగాను తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ తిరుమానుషారం కాటన్ మిలర్స్ అసోసియేషన్ వారు పత్తి పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పై మంగళవారం మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారితో చర్చ జరిపారు. తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ వారితో సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మంత్రి హామీ మేరకు నిరవధిక సమ్మె బంధు ను విరమిస్తున్నట్లు నేటి నుంచి మార్కెట్ యార్డులో జిన్నింగ్ మిల్లుల యందు సిసిఐ వారు యదావిధిగా పత్తి కొనుగోళ్లు జరపనున్నారని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరు స్వప్నా సదానందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులకు,వ్యాపారస్తులకు, గుమస్తాలకు, దడువాయి,మరియు కార్మికులకు తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ



**-పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి..**

**-మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య.**

**జమ్మికుంట/హుజూరాబాద్,నవంబర్ 18, మన వార్త ప్రతినిధి):**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం హుజూరాబాద్ మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా ఎప్పటికప్పుడు గమనిస్తూ దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ ఏఈ సుధాకర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అశ్విని గాంధీ, అకౌంటెంట్ ఆర్తి, మెప్మా టి ఎం సి మల్లీశ్వరి, సిఎల్ఆర్పి రమ, స్వరూపలతో పాటు ఆర్పీలు పాల్గొన్నారు.

## టీఆర్టిఎఫ్ "80" వసంతాల విద్యాసదస్సు పోస్టర్ ఆవిష్కరణ"

**-టిఆర్టిఎఫ్ 80 వసంతాల రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి..**

**-టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 18**

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల సేకరణలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ మర్రిమడ్ల పాఠశాలను టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ సందర్శించడం జరిగింది. టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్లి ఆధ్వర్యంలో 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల కొరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తూ 80 సంవత్సరాలు గడిచిన సందర్భంగా డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సుకు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్రం టీచర్ ఫెడరేషన్ 80 వసంతాలు రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) 1944 లో స్వాతంత్ర పూర్వం నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి ఏర్పడిన ఏర్పడిన సంఘమన్నారు. మొదట ఏపీటిఎఫ్ ఏర్పడిన సంఘం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత టిఆర్టిఎఫ్ గా అవతరించిందన్నారునాటి నుంచి నేటి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ఉద్యమిస్తున్న సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు విక్కుర్తి హనుమాన్లు గౌడ్, గోలి రాధ కిషన్,ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పులి ప్రవీణ్ కుమార్, కొనారావుపేట మండల అధ్యక్షుడు గాజెంగి విష్ణు, టిఆర్టిఎఫ్ నాయకులు భూక్యా సతీష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు టి. భాస్కర్, డి రవి, శాంత కుమారి, ఇస్రాత్ బేగం, జి. బాబు తదితరులు పాల్గొన్నారు.




## భక్తులకు అన్ని వసతులు కల్పించాలి


**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ - 18 ( మన వార్త ప్రతినిధి )**

వేములవాడ కు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా భీమేశ్వర స్వామి ఆలయానికి రోజు ఎందరు భక్తులు వస్తున్నారు? ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు. క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు.కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహచారి, ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల్ పరిధిలో కార్డాన్ సెర్చ్ ఆపరేషన్ నేర నియంత్రణకు పోలీసులు దృఢ చర్యలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 18 మన వార్త**:అల్వాల్ పరిధిలో నేరాల నిర్మూలన, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పోలీసులు విస్తృత స్థాయి కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. హస్మత్పేట్ ప్రాంతంలో భారీ పోలీస్ బలగాలతో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆపరేషన్ ప్రజలలో విశేష స్పందనను రేకెత్తించింది.ఈ ఆపరేషన్ను మేడ్చల్ డీసీపీ పర్యవేక్షణలో, ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అమలు చేశారు. పోలీసు బృందాలు ప్రాంతంలోని 450 ఇండ్లను తనిఖీ చేయడంతో పాటు 2500 మంది వ్యక్తులను చెక్ చేశాయి. వీరిలో మహారాష్ట్ర నుండి 250 మంది, కర్ణాటక నుండి 185 మంది, ఉత్తరప్రదేశ్ నుండి 125 మంది, బీహార్ నుండి 85 మంది, జార?ండ్ నుండి 85 మంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. జీవనోపాధి కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చే వారిపై పోలీసులు పూర్తి స్థాయి పర్యవేక్షణ నిర్వహించారు.డీసీపీ మీడియాకు తెలియజేస్తూ గతంలో నేరచరిత్ర ఉన్న వ్యక్తులను గుర్తించడానికి బయోమెట్రిక్ పరికరాల ద్వారా వేలిముద్రలు సేకరించాం. ఈ ప్రక్రియలో గతంలో దొంగతనాలు చేసిన 11 మంది నిందితులను గుర్తించగలిగాం. అలాగే 11 మంది రౌడీ షీటర్లను చెక్ చేసాము అని పేర్కొన్నారు.అదనంగా నిర్వహించిన తనిఖీలో 46 లీటర్ల బెల్ట్ షాప్ మద్యం స్వాధీనం పిడిఎస్ రేషన్ బియ్యం సీజ్ 600 టూ వీలర్ వాహనాల తనిఖీ, ఇందులో 22 వాహనాలు పత్రాలు లేని కారణంగా సీజ్ 120 ఆటోలు,పలు ఫోర్ వీలర్ వాహనాలు చెక్ పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేయించడం వంటి కీలక చర్యలు తీసుకున్నారు. ఈ ఆపరేషన్లో అడిషనల్ డీసీపీ పురుషోత్తం,పేట్ బషీరాబాద్ ఏసీపీ బాల గంగిరెడ్డి,మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి,అల్వాల్ సిఐ ప్రశాంత్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శంకరయ్య,మొత్తం 10 మంది ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్-ఇన్స్పెక్టర్లు,విస్తృత పోలీసు బలగాలు ఆపరేషన్ సందర్భంగా అనుమానాస్పద ఇళ్లు, అద్దె గదులు, వ్యక్తుల ఐడీలు, వాహనాల పత్రాలను ఖచ్చితంగా ధృవీకరించారు. నేరాల్లో ఉపయోగించే అవకాశమున్న వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టారు.పోలీసులు ప్రజలకు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజల సహకారం లేకుండా నేర నిర్మూలన సాధ్యం కాదు. అనుమానస్పద కదలిక కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి అని విజ్ఞప్తి చేశారు.



# దిగి వచ్చిన బంగారం ధరలు..



హైదరాబాద్ కొన్ని రోజులుగా స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధర మంగళవారం కిందకు దిగి వచ్చింది. ఈ రోజు (నవంబర్ 18) మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో ప్రకారం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 660కి చేరింది  నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ. 1,740 తగ్గింది.ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 350కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ. 1,600 తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్లలో తగ్గుదలకు అనుగుణంగా మన దేశంలో బంగారం ధరల్లో స్థిరీకరణ జరగడమే ఈ తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది . ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 810కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 500కి చేరుకుంది.ఇక, వెండి ధరల్లో కూడా భారీ తగ్గుదల నమోదైంది. కేజీకి 5,000 రూపాయల మేర వెండి ధర తగ్గింది . హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1, 70, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 62, 000గా ఉంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



న్యూఢిల్లీ  దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరు రోజుల లాభాల తర్వాత నష్టాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అమ్మకాలతో అస్థిరతకు గురయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం 85,042.37 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 85,042.41పాయింట్ల వద్ద గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 84,558.36 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. చివరకు 277.93 పాయింట్ల నష్టంతో 84,673.02 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 103.40 పాయింట్లు తగ్గి 25,910.05 వద్ద ముగిసింది. నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం తగ్గింది. అయితే, నిఫ్టీ మిడ్‌క్యాప్ 61,220.25 పాయింట్ల సరికొత్త రికార్డు గరిష్ట స్థాయిని తాకిన తర్వాత 0.6 శాతం దిగువన ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఇంట్రాడేలో 59,103.65 తాజా గరిష్ట స్థాయిని తాకిన తర్వాత స్వల్ప నష్టాలతో ముగిసింది. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐటీ, మెటల్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం తగ్గాయి. నిఫ్టీలో భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్ ప్రధాన లాభాలను ఆర్జించాయి. టెక్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, జియో ఫైనాన్షియల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి.


# క్లౌడ్‌ఫ్లేర్ సర్వర్ డౌన్..



## -మళ్లీ మొరాయించిన ఎలాన్ మస్క్ 'ఎక్స్'..!


న్యూఢిలీ  ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) మళ్లీ మొరాయిస్తున్నది. సాయంత్రం 5గంటల భారత్‌లో 'ఎక్స్' పని చేయడం లేదు. డిజిటల్ ప్లాట్‌ఫాట్స్ ట్రాకర్ వెబ్‌సైట్ అయిన డౌన్‌డెటెక్టర్‌లో వేలాది మంది వినియోగదారులు ఫిర్యాదు చేశారు. తమ అకౌంట్స్‌ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ రిపోర్ట్ చేశారు. 'ఎక్స్' యాప్‌తో పాటు వెబ్‌సైట్‌లో లాగిన్ చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. పలువురు ఇంటర్నల్ సర్వర్ ఎర్రర్ సందేశం వస్తున్నట్లుగా తెలిపారు. భారత్‌తో పాటు అమెరికాలోనూ 'ఎక్స్'ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ యూజర్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలాచోట్ల ఎక్స్ పని చేయడం లేదని సమాచారం. అయితే, ఎక్స్ పని చేయకపోవడానికి క్లౌడ్‌ఫ్లేర్‌లోని సాంకేతిక సమస్య కారణంగా సమాచారం.అయితే, దీనిపై ఇప్పటి వరకు 'ఎక్స్' ఎలాంటి ప్రకటన జారీ చేయలేదు. పలువురు యూజర్లు ఇతర సోషల్ మీడియా వేదికగా ఎక్స్‌తో పాటు పలువురు వెబ్‌సైట్స్ సైతం పని చేయడం లేదని పేర్కొన్నారు. క్లౌడ్‌ఫ్లేర్‌లోని హోస్ట్ సర్వర్ డౌన్ అయ్యిందని ఓ యూజర్ తెలిపాడు. అదే సమయంలో వేలాది మంది డౌన్ డిటెక్టర్‌లోనూ సమస్యలను ఎదుర్కొంటున్నట్లుగా తెలిపారు. ఈ సాంకేతిక లోపం ప్రపంచవ్యాప్తంగా భారీగా కనిపిస్తున్నది. ఎక్స్ మొబైల్ యాప్ నుంచి 61 శాతం మంది ఫిర్యాదు చేయగా.. వెబ్‌సైట్ పని చేయడం లేదని 28శాతం, సర్వర్ కనెక్షన్ లోపాలు తలెత్తినట్లుగా 11శాతంగా మంది ఫిర్యాదు చేసినట్లుగా డేటా పేర్కొంది. అయితే, దీనిపై క్లౌడ్‌ఫ్లేర్ స్పందించింది. క్లౌడ్‌ఫ్లేర్ సిస్టమ్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తిందని.. సమస్యను గురించి వేగంగా పరిష్కరిస్తామని పేర్కొంది. అయితే, గత కొంతకాలంగా ఎక్స్ మొరాయిస్తూ వస్తున్నది. తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దాంతో యూజర్లు ఇబ్బందిపడుతున్నారు.

# కాగ్నిజెంట్‌లో ఉద్యోగులపై నిఘా!




న్యూఢిల్లీ ఉద్యోగుల పనితీరును అంచనా వేసేందుకు సాఫ్ట్‌వేర్ కంపెనీ కాగ్నిజెంట్  కఠినమైన విధానాన్ని తీసుకొస్తున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఉద్యోగుల ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్ మానిటర్ ఐదు నిమిషాలు ఆగినా.. ఎలాంటి యాక్టివిటీ లేకున్నా.. దానిని 'ఐడిల్'గా మార్కింగ్ చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం గాను కంపెనీ 'ప్రోహాన్స్' అనే టూల్‌ను వినియోగించేందుకు సిద్ధమవుతుందట.కాగ్నిజెంట్ ఇప్పుడు ఉద్యోగుల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం ఈ పర్యవేక్షణ వ్యవస్థను తీసుకువచ్చింది.కంపెనీ జారీ చేసిన ల్యాప్‌టాప్‌లు, పీసీల ద్వారా ఉద్యోగుల పనితీరును ట్రాక్ చేస్తోంది. ఇందుకోసం 'ప్రోహాన్స్' వంటి వర్క్ ఫోర్స్ మేనేజ్‌మెంట్ సాధనాలను వినియోగిస్తోంది. ఉద్యోగులు ఉపయోగించే కీబోర్డు, మౌస్‌ల ద్వారా ట్రాక్ చేస్తోంది. ఈ తరహా ట్రాకింగ్‌పై విమర్శలు వస్తున్నాయి.5 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉద్యోగి పని చేయకుండా ఖాళీగా ఉన్న సమయాన్ని ప్రోహాన్స్ వంటి టూల్ ట్రాక్ చేస్తుంది. మౌస్ లేదా కీబోర్డు 5 నిమిషాల కంటే ఎక్కువసేపు ఇన్-యాక్టివ్‌గా ఉంటే ఆ ఉద్యోగి ఖాళీగా ఉన్నట్లు పరిగణిస్తారు. అదే 15 నిమిషాల కంటే ఎక్కువసేపు ఇన్-యాక్టివ్‌గా ఉంటే వేరే పనిలో నిమగ్నమైనట్లు పరిగణిస్తారు.ఈ మానిటరింగ్ వ్యవస్థ ఒక్కో టీమ్‌కు ఒక్కో విధంగా ఉంటుందని కథనాలు వెలువడ్డాయి.ఈ ట్రాకింగ్ వ్యవస్థపై విమర్శలు వస్తుండటంతో కంపెనీ స్పందించింది. ఈ ట్రాకింగ్‌ను ఉద్యోగి పనితీరుకు ముడిపెట్టబోమని స్పష్టం చేసింది. ప్రమోషన్లు, బోనస్ వంటి అంశాల్లో ఈ డేటాను ఉపయోగించబోమని వెల్లడించింది. ఇతర సంస్థల మాదిరిగానే ఉత్పాదకతను పెంచే టూల్స్‌ను మాత్రమే ఉపయోగిస్తున్నట్లు తెలిపింది.

# టాక్స్ రిఫండ్ ఆలస్యమైందా..




## -ప్రభుత్వం మీకు వడ్డీ చెల్లిస్తుంది తెలుసా?

న్యూఢిల్లీ ప్రతి ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత.. ఆ సంవత్సరంలో నిర్దిష్ట ఆదాయ పరిమితి దాటితే దానిపై పన్ను చెల్లించాల్సి వస్తుంది. ఇక్కడ మీరు చెల్లించాల్సిన అసలు పన్ను కంటే ఎక్కువ మొత్తం ప్రభుత్వానికి చెల్లించినప్పుడు.. ఆ అదనపు మొత్తాన్ని తిరిగి పొందొచ్చు. దీనిని ఇన్‌కం టాక్స్ రిఫండ్ (పన్ను వాపసు) అంటారు. చివరికి పన్ను లెక్కల ద్వారా మినహాయింపులు, తగ్గింపులు అన్నీ చూసి.. మీరు ఎక్కువ చెల్లించినట్లు గుర్తిస్తే.. రిఫండ్ జారీ చేస్తుంది ఆదాయపు పన్ను శాఖ. సాధారణంగా ఐటీ రిటర్న్లు ఫైల్ చేసిన తర్వాత 30 రోజుల్లోపు ఇ- వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ధ్రువీకరణ పూర్తయ్యాక.. ఆదాయపు పన్ను శాఖ మీ ఐటీఆర్‌ను ప్రాసెస్ చేసేందుకు 20-45 రోజుల వరకు సమయం పడుతుంది. ప్రాసెస్ పూర్తయ్యాక.. 2-10 రోజుల్లో బ్యాంక్ అకౌంట్లో క్రెడిట్ అవుతుంది. అంటే మొత్తంగా రోజుల నుంచి నెలల్లోగా టాక్స్ రిఫండ్ వస్తుంది.కొందరికి టాక్స్ రిఫండ్ తొందరగానే పడుతుంటుంది. ఇంకొందరికి నెలలు గడుస్తున్నా పన్ను వాపసు రానేరాదు. అయితే ఐటీఆర్ ఫైల్ చేసి ఇంకా రిఫండ్ కోసం ఎదురుచూస్తున్నట్లయితే.. ఆందోళన చెందాల్సిన పని లేదు. టాక్స్ పేయర్ తప్పులేకుండా రిఫండ్ ఆలస్యమైతే.. ప్రభుత్వం అప్పుడు మీకు రిఫండ్ మాత్రమే కాకుండా దానిపై వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది.ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. సెక్షన్ 244%ూ% ప్రకారం ఆలస్యమైనటువంటి రిఫండ్ మొత్తంపై పన్ను శాఖ.. నెలకు 0.5 శాతం చొప్పున సాధారణ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఇది సంవత్సరానికి 6 శాతంగా ఉంటుంది. ప్రస్తుత ఐటీఆర్ గడువు తేదీ 2025 సెప్టెంబర్ 16తో చూస్తే.. ఆలోపు ఐటీఆర్ ఫైల్ చేసి ఉంటే.. వడ్డీ లెక్కించే కాలం ఏప్రిల్ 1 నుంచి రిఫండ్ చెల్లించే తేదీ వరకు ఉంటుంది. గడువు దాటిన తర్వాత ఐటీఆర్ ఫైల్ చేస్తే అప్పుడు ఐటీఆర్ ఫైల్ చేసినప్పటి నుంచి రిఫండ్ చెల్లించే వరకు వడ్డీని లెక్కిస్తారు.ఇక్కడ మీరు టీడీఎస్ లేదా అడ్వాన్స్ టాక్స్ లేదా సెల్ఫ్ అసెస్మెంట్ టాక్స్ ద్వారా అధిక పన్ను చెల్లించినప్పుడు.. మీ తరఫున ఎలాంటి పొరపాటు లేనప్పుడు వడ్డీ పొందేందుకు అర్హత సాధిస్తారు. అదే ఆలస్యం అనేది పన్ను చెల్లింపుదారుడి పొరపాటుతో జరిగినట్లయితే వడ్డీ రాదు. ఇక్కడ అసంపూర్తి సమాచారం ఇవ్వడం, తప్పుడు వివరాలు, తప్పుడు బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ ఇవ్వడం సహా నోటీసులకు నిర్దిష్ట సమయంలో స్పందించకపోవడం వంటివి టాక్స్ పేయర్ పొరపాట్ల కిందికి వస్తాయి. మీ రిఫండ్ మొత్తం రూ. 100 కంటే తక్కువగా ఉంటే కూడా వడ్డీ రాదు. రిఫండ్ ఆలస్యం అయ్యేందుకు కారణాలివే..ఐటీఆర్ ఫైల్ చేశాక.. రిఫండ్ లేట్ అయ్యేందుకు చాలానే కారణాలు ఉంటాయి. ఇక్కడ ముందుగా డేటా సరిపోలకపోవడం గురించి మాట్లాడుకోవాలి. ఫారం 26%ూూ, ూ×ూ% లేదా %ు×ూ% లో పొందుపర్చిన ఆదాయ వివరాలకు, ఐటీఆర్ వివరాలకు తేడా ఉండటం.. టీడీఎస్/టీసీఎస్ క్రెడిట్ సరిపోలకపోవడం వల్ల ఆలస్యం అవ్వొచ్చు.ఇన్‌కంటాక్స్ ఇ- ఫైలింగ్ పోర్టల్‌లో బ్యాంక్ అకౌంట్‌ను ముందుగా ధ్రువీకరించకపోవడం వల్లమీ పాన్ కార్డును.. ఆధార్ కార్డుతో లింక్ చేయకపోవడం వల్ల పాన్ కార్డు ఇనాపరేటివ్ అవుతుంది. అప్పుడు కూడా రిఫండ్ నిలిచిపోతుంది.ఐటీఆర్ ఫైల్ చేసిన 30 రోజుల్లోపు ధ్రువీకరించకపోతే (ఇ- వెరిఫై) రిటర్న్ చెల్లదు.క్యాపిటల్ గెయిన్స్ టాక్స్, విదేశీ ఆదాయం, ఇతర ఆదాయ వనరులు ఎక్కువగా ఉంటే వీటిపై నిశితంగా దృష్టి సారించడం వల్ల ఆలస్యం అవుతుంది.మునుపటి సంవత్సరాల నుంచి పెండింగ్‌లో టాక్స్ డిమాండ్స్ ఉంటే రిఫండ్ ఆగిపోతుంది.

# కోల్‌కతా టెస్ట్‌లో టీమిండియా సెల్ఫ్ గోల్...





## –ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన గవాస్కర్, అశ్విన్..!

ముంబై,:దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదిక జరిగిన టెస్టులో భారత జట్టు ఘోర పరాజయం పాలైంది. టీమిండియా బ్యాట్స్‌మెన్ స్పిన్ ఆడడంలో ఉన్న బలహీనతను మరోసారి బయటపెట్టింది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్ టర్నింగ్ పిచ్ కావాలని కోరుకుంది. కానీ, ఆ నిర్ణయే టీమిండియాకు శాపంగా మారింది. టర్నింగ్ పిచ్‌తో ప్రయోజనం పొందాలని ఆశించిన భారత బ్యాట్స్‌మెన్ దక్షిణాఫ్రికా స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు ఇబ్బందిపడ్డారు. ఈ క్రమంలో మాజీ స్పిన్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ భారత బ్యాట్స్‌మెన్ స్పిన్ ఆడడంలో అత్యుత్తమం కాదని పేర్కొన్నారు. చాలా పాశ్చాత్య ఆటగాళ్లు వారి కంటే మెరుగ్గా ఉన్నారని వ్యాఖ్యానించారు. అశ్విన్ మాట్లాడుతూ 'ప్రస్తుతం మనం స్పిన్‌లో అత్యుత్తమ ప్లేయర్లం కాదు. చాలా పాశ్చాత్య జట్లు మనకంటే మెరుగ్గా ఉన్నాయి. ఎందుకంటే వారు భారత్‌కు వచ్చి స్పిన్‌ను ప్రాక్టీస్ చేస్తున్నారు. మేం అంతగా సిద్ధం కాము' అంటూ వ్యాఖ్యానించాడు. భారత ఆటగాళ్లు ఫాస్ట్ బౌలింగ్‌ను అద్భుతంగా ఆడతారని అశ్విన్ తెలిపాడు. ఎందుకంటే దాన్ని సవాల్‌గా భావిస్తారని.. కానీ, స్పిన్‌కు అదే విధానాన్ని అవలంభిస్తున్నట్లుగా కనిపించడం లేదని తెలిపాడు.సునీల్ గవాస్కర్ ఏమన్నారంటే..అలాగే, లెండజరీ బ్యాట్స్‌మన్ సునీల్ గవాస్కర్ సైతం ఓటమిపై స్పందించారు. భారత ఆటగాళ్లకు స్పిన్ బలహీనతకు ప్రధాన కారణం డొమెస్టిక్ క్రికెట్‌కు దూరంగా ఉండడమేనన్నారు. ఆటగాళ్లు దేశీయ క్రికెట్ ఆడరని.. రంజీలు ఆడితే అలాంటి పిచ్‌లపై ఆడటం అలవాటవుతుంది. దేశీయ క్రికెట్ జట్లు సైతం టర్నింగ్ పిచ్‌లను సిద్ధం చేస్తాయని.. కానీ, మన ఆటగాళ్లలో ఎంత మంది రంజీలు ఆడుతున్నారు అంటూ ఆయన ప్రశ్నించారు. ప్లేయర్లు దేశీయ సర్క్యూట్‌కు దూరంగా ఉన్నప్పుడు, టర్నింగ్ పిచ్‌లపై ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. వర్క్‌లోడ్‌పై గవాస్కర్ విమర్శలు గుప్పించారు. చాలామంది ఆటగాళ్లు తమ ఫామ్ కోల్పోయిన సమయంలో మాత్రమే రంజీలు ఆడుతున్నారని.. మిగతా సమయంలో 'పనిభారం' పేరుతో దూరంగా ఉంటారన్నారు. స్పిన్ పిచ్‌లపై ఆడాల్సి వస్తే.. దేశీయ క్రికెట్ కంటే మెరుగైంది మరొకటి లేదని గవాస్కర్ స్పష్టం చేశారు. టీమ్ ఇండియాకు స్పిన్ పిచ్‌లపై ఆడగల నమ్మకమైన బ్యాట్స్‌మెన్ అవసరమైతే.. సెలెక్టర్లు దేశీయ క్రికెట్ ఆడే ఆటగాళ్లపై ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు.

# గంభీర్ నేతృత్వంలో చెమటోడ్చిన ప్లేయర్లు..!





ముంబై, దక్షిణాఫ్రికాతో జరిగిన తొలిటెస్టులో భారత జట్టు పరాజయం పాలైంది. ఈ నెల 22 నుంచి గౌహతిలో రెండోటెస్టు జరుగనున్నది. అయితే, ఈ పరాజయంతో రెండురోజులు విశ్రాంతి తీసుకోవడానికి బదులుగా జట్టు శిక్షణ తీసుకోవడంలో నిమగ్నమైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత జట్టు సభ్యులు పలువురు మంగళవారం ప్రాక్టీస్ చేశారు. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారతదేశం 0–1తో వెనుకపడింది. రెండోటెస్టును ఎలాగైనా సమయం చేసి సిరీస్‌ను సమం చేయాలని భావిస్తున్నది. కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలో భారత ఆటగాళ్లు ఈడెన్ గార్డెన్స్‌లో శిక్షణ పొందారు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాత్రం ప్రాక్టీస్‌లో కనిపించలేదు.చాలామంది బ్యాట్స్‌మెన్ ప్రాక్టీస్‌లో చెమటోడ్చారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ధ్రువ్ జురెల్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా నెట్స్‌లో బ్యాటింగ్ చేయగా.. ఆకాశ్‌దీప్, వాషింగ్టన్ సుందర్, కోల్‌కతాకు చెందిన పలువురు బౌలింగ్ చేశారు. కోల్‌కతా టెస్ట్‌లో భారత జట్టు ఓటమిని పాలైంది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. ఆ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా స్పిన్నర్లు సైమన్ హార్మర్, కేశవ్ మహారాజ్‌లపై భారత బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బందిపెట్టారు. టర్నర్ పిచ్‌లతోనే దక్షిణాఫ్రికాను ఇరుకున పెట్టాలని భావించిన టీమిండియా.. అదే వ్యూహంతో బోల్తాపడింది. నెట్ సెషన్‌లో సాయి సుదర్శన్, జురెల్ స్పిన్నర్లను ఎదుర్కొన్నారు. ఇద్దరూ ప్యాడ్‌లు ధరించి ముమ్మరంగా సాధన చేశారు. సాయి సుదర్శన్‌కు తొలి టెస్టు తుదిజట్టులో చోటు దక్కలేదు. అయితే, గౌహతి మ్యాచ్‌లో కూడా ఛాన్స్ లభించే అవకాశాలు తక్కువే.అలాగే, ధ్రువ్ జురెల్ కుడి కాలుకు ప్యాడ్‌లు లేకుండా సాధన చేయడం కనిపించింది. రివర్స్ స్వీప్‌పై ఎక్కువగా దృష్టి పెట్టాడు. ఈ ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌లో హెడ్‌కోచ్ గంభీర్ సాయి సుదర్శన్ ప్రాక్టీస్‌ను నిశితంగా పరిశీలించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్థానం కోసం సాయి సుదర్శన్ పోటీ పడుతున్నాడు. కోల్‌కతా టెస్టులో గిల్ గాయపడ్డ విషయం తెలిసిందే. రెండో టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశం లేదు. అయితే, సుదర్శన్ నెట్స్‌లో ఇబ్బంది పడుతున్నట్లు కనిపించాడు. నెట్ బౌలర్లు చాలా ఇబ్బంది పెట్టారు. గంభీర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సైతం బ్రేక్ టైమ్‌లో సాయి సుదర్శన్‌తో సుదీర్ఘంగా చర్చించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. చాలా సేపు బ్యాటింగ్ చేసిన జడేజాతో సహా ఆరుగురు ప్లేయర్లు మాత్రమే ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌లో


# టీమిండియాతో సిరీస్ వాయిదా..!



ముంబై, వన్డే వరల్డ్ ఛాంపియన్‌గా స్వదేశంలో తొలి సిరీస్ ఆడాలనుకున్న భారత మహిళల జట్టుకు షాక్. సొంతగడ్డపై డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌తో జరగాల్సిన వైట్‌బాల్ సిరీస్ వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం టీమిండియాతో బంగ్లా మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ ఆడాల్సి ఉంది. కానీ, మాజీ ప్రధాని హేక్ హసీనాకు ఉరి శిక్ష విధించడంపై ఢాకాలో నిప్పురాజుకుంది. ప్రస్తుతం ఆ దేశంలో హై అలర్ట్ ప్రకటించింది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో భారత పర్యటనకు తమ మహిళల జట్టును పంపేందుకు ఆ దేశ బోర్డు సిద్ధంగా లేదని తెలుస్తోంది.తొలిసారి విశ్వవిజేతగా అవతరించిన భారత జట్టు అదే ఉత్సాహంతో బంగ్లాదేశ్‌ను చిత్తు చేయాలనుకుంది. సిరీస్‌కోసం టీమిండియా క్రికెటర్లు సిద్ధమవుతున్నారు కూడా. కానీ, ఇంతలోనే పరిస్థితులు మారిపోయాయి. నిరుడు విద్యార్థి నిరసనలను అణచివేసే క్రమంలో 1,400 మంది మృతికి కారణమైన మాజీ ప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ కోర్టు మరణ శిక్ష విధించింది. అంతేకాదు భారత్‌లో తలదాచుకున్న హసీనాను తమకు అప్పగించాలని మోడీ ప్రభుత్వాన్ని కోరింది బంగ్లాదేశ్ గవర్నమెంట్ దాంతో.. ఆ దేశంలో మరోసారి నిరసనలు పెల్లుబికాయి. ఆ నిరసనలు కాస్త హింసాత్మకంగా మారాయి. ఈ రాజకీయ అల్లర్ల కారణంగానే బంగ్లాదేశ్ జట్టు భారత పర్యటన వాయిదా పడింది. ఈ విషయంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బీసీసీఐకి సమాచారమిచ్చింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వన్డే, టీ20 సిరీస్ షెడ్యూల్‌ను మార్చడమే మంచిదని బీసీసీఐకి సూచించింది.ఈ ఏడాది భారత పురుషుల జట్టు బంగ్లాదేశ్ పర్యటన కూడా వాయిదా పడిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17–31 మధ్య ఆ దేశంలో వన్డే, టీ20 సిరీస్ ఆడాల్సింది. కానీ, ఇరుదేశాల క్రికెట్ షెడ్యూల్, ఇతర కమిట్‌మెంట్స్ కారణంగా పర్యటన వాయిదా వేసేందుకు ఇరు బోర్డులు అంగీకరించాయి. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా వెళ్లనుంది.నిరుడు ప్రపంచకప్...ద్వైపాక్షిక సిరీస్‌లపై, అంతర్జాతీయ టోర్నీలపై ఆతిథ్య దేశాల్లోని అభద్రతా పరిస్థితులు ప్రభావం చూపడం చూశాం. నిరుడు స్వదేశంలో అల్లర్ల కారణంగా మహిళల టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను సైతం బంగ్లా వదులుకుంది. అప్పుడు నిరసనకారులను చంపేయాలని ఆదేశించిన హసీనాపై ఇప్పుడు అంతర్జాతీయ శిక్షా ట్రిబ్యునల్ కోర్టు మరణ శిక్ష విధించింది. దాంతో.. ఆమె మద్దతుదారులు రాజధాని ఢాకాలో విధ్వంసం సృష్టిస్తున్నారు. అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్ రాజకీయ కక్షతోనే హసీనాకు ఉరి శిక్ష పడేలా చేశారని మండిపడుతున్నారు అవామీ లీగ్ పార్టీ సభ్యులు. ఫలితంగా.. ఐసీసీ భవిష్యత్ పర్యటనల కార్యక్రమంలో భాగంగా డిసెంబర్‌లో భారత్‌కు రావాల్సిన బంగ్లాదేశ్ మహిళల జట్టు ఆలస్యంగా రానుంది.

# న్యూజిలాండ్‌కు భారీ షాక్..


## –కీలక ప్లేయర్ ఔట్...



ముంబై స్వదేశంలో వెస్టిండీస్‌తో న్యూజిలాండ్ మూడు వన్డేల సిరీస్ ఆడుతుంది. ఈ క్రమంలో కివీస్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్, తొలి వన్డే సెంచరీ చేసిన డారిల్ మిచెల్ గాయం కారణంగా మిగిలిన రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. క్రైస్ట్‌చర్చ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో మిచెల్ తొడ కండరాలు పట్టేశాయి. మ్యాచ్ లోనే కాసేపు మిచెల్ బాగా ఇబ్బంది పడ్డాడు. మ్యాచ్ అనంతరం అతడిని ఆస్పత్రికి తరలించి వివిధ పరీక్షలు నిర్వహించారు.మిచెల్‌కు స్కానింగ్ చేయగా.. చిన్నపాటి చీలిక ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో అతడికి రెండు వారాల విశ్రాంతి అవసరమని సూచించారు. ఈ క్రమంలో అతడిని జట్టును నుంచి న్యూజిలాండ్ సెలక్టర్లు తప్పించారు. మిచెల్ స్థానాన్ని వెటరన్ బ్యాటర్ హెన్రీ నికోల్స్‌తో భర్తీ చేశారు. మిచెల్ ఆరోగ్యం గురించి ఆ జట్టు కోచ్ రాబ్ వాల్టర్ కీలక వ్యాఖ్యలు చేశారు.'మిచెల్ వంటి అద్భుతమైన ఆటగాడు సిరీస్ మధ్యలో గాయం కారణంగా దూరమవ్వడం మాకు గట్టి ఎదురు దెబ్బే. అతడు మా జట్టులో కీలక సభ్యుడు. తదుపరి రెండు మ్యాచ్‌లలో అతడి లేని లోటు మాకు కచ్చితంగా కనిపిస్తుంది' అని కోచ్ రాబ్ వాల్టర్ పేర్కొన్నారు. మిచెల్ తిరిగి వెస్టిం?డీస్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ సమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించే అవకాశముందని సమాచారం. ఇప్పటికే తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలిచి.. సిరీస్ లో 1–0 ఆధిక్యంలో ఉంది. నవంబర్ 19న రెండో వన్డే జరగనుంది న్యూజిలాండ్ జట్టు(అంచనా): డెవాన్ కాన్వే, రాచిన్ రవీంద్ర, విల్ యంగ్, హెన్రీ నికోల్స్, టామ్ లాథమ్(వికెట్ కీపర్), మైఖేల్ బ్రేస్‌వెల్, మిచెల్ సాంట్నర్(కెప్టెన్), జకారీ ఫౌల్క్స్, కైల్ జామిసన్, మాట్ హెన్రీ, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్, బ్లెయిర్ టిక్నర్, మార్క్ చాప్‌మన్

# పాకిస్తాన్‌లో అస్వస్థతకు గురైన శ్రీలంక ప్లేయర్లు..


## –ఇద్దరిని వెనక్కి పిలిచిన శ్రీలంక క్రికెట్ బోర్డు..!





ముంబై, పాకిస్తాన్ వేదికగా జరుగుతున్న టీ23 ట్రై సిరీస్ నుంచి కెప్టెన్ చరిత్ అసలంకతో సహా జట్టులోని ఇద్దరు సీనియర్ ప్లేయర్ ఆరోగ్య సమస్యలతో తిరిగి స్వదేశానికి రానున్నారని శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. పాకిస్తాన్, జింబాబ్వే, శ్రీలంక జట్లు ట్రై సిరీస్‌లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఈ ట్రై సిరీస్‌లో కెప్టెన్ దాసున్ షనకాను కెప్టెన్‌గా నియమించింది. ఫాస్ట్ బౌలర్ అసిత ఫెర్నాండో స్థానంలో పవన్ రత్నాయకే జట్టులోకి తీసుకున్నట్లు శ్రీలంక క్రికెట్ ఒక ప్రకటనలో తెలిపింది. కెప్టెన్ చరిత్ అసలంక, ఫాస్ట్ బౌలర్ అసిత్ ఫెర్నాండో ఇద్దరూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. దాంతో స్వదేశానికి తిరిగి రానున్నారని తెలిపింది. శ్రీలంక, పాకిస్తాన్, జింబాబ్వే మధ్య జరగనున్న ట్రై–సిరీస్‌కు ఇద్దరూ దూరంగా ఉంటారని 'ఎక్స్'పోస్ట్‌లో పేర్కొంది. అయితే, వారికి ఏమైంది.. ఏ సమస్యతో బాధపడుతున్నారన్నది మాత్రం చెప్పలేదు.బిజీ సీజన్‌కు ముందు ఇద్దరికి సరైన వైద్య సహాయం అందించేందుకు ఇద్దరు ఆటగాళ్లను వెనక్కి పిలిచినట్లు బోర్డు పేర్కొంది. ఈ ముందు జాగ్రత్త నిర్ణయంతో వారికి సరైన సంరక్షణ లభిస్తుందని.. భవిష్యత్ మ్యాచ్‌లకు ముందు కోలుకోవడానికి తగినంత సమయం ఉంటుందని ప్రకటనలో పేర్కొంది. అసలంక స్థానంలో దాసున్ షనకా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని.. అసిత ఫెర్నాండో స్థానంలో పవన్ రత్నాయకేను టీ20 అంతర్జాతీయ జట్టులో చోటు కల్పించినట్లు చెప్పింది. ఇదిలా ఉండగా.. ఇస్లామాబాద్‌లో ఇటీవల జరిగిన ఘోరమైన ఆత్మాహుతి దాడి జరిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భద్రతా సమస్యలతో పలువురు శ్రీలంక క్రికెటర్లు స్వదేశానికి వెళ్లిపోవాలని భావించారు. కానీ, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ భారీ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడంతో శ్రీలంక బోర్డు ప్లేయర్లను ఒప్పించింది. గతంలో శ్రీలంక క్రికెటర్లపై ఉగ్ర దాడి జరిగిన విషయం తెలిసిందే.

## అనంత్ అంబానీ 'వంతారా'పై డాక్యుమెంటరీ..



హైదరాబాద్ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత్ అంబానీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జంతు సంరక్షణ ప్రాజెక్ట్ వంతారాపై ప్రత్యేక డాక్యుమెంటరీ తెరకెక్కింది. 'వంతారా సాంక్చురీ స్టోరీస్' పేరుతో ఈ డాక్యుమెంటరీ రాగా ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ డాక్యు ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. సాంక్చురీ స్టోరీస్ సీజన్– 1 పేరుతో ఈ సిరీస్‌ను విడుదల చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద జంతు సంరక్షణ కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ ప్రాజెక్టును దాని వెనుక ఉన్న కృషిని, లక్ష్యాలను ఈ డాక్యుమెంటరీ ప్రజలకు పరిచయం చేయనుంది.అమెరికాకు చెందిన ట్రావెలర్, టెలివిజన్ హోస్ట్ ఫారెస్ట్ గాలంటే ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరించగా.. వంతారాలోనే చిత్రీకరణ జరుపుకొన్న ఈ డాక్యుమెంటరీని ఆరు ఎపిసోడ్‌లుగా అందుబాటులో ఉంచారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో సుమారు 3000 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టులో గాయపడిన, అంతరించిపోతున్న జంతువులను ఎలా రక్షిస్తున్నారు, వాటికి అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలు, పునరావాస కేంద్రాల గురించి ఇందులో చూపించనున్నారు.

## గెట్ రెడీ.. సూర్య ...

### –షూటింగ్ మొదలయ్యే టైం ఫిక్స్..!

హైదరాబాద్ కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఇప్పటికే ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో కరుప్పు సినిమా చేస్తుండగా.. మరోవైపు సూర్య 47 ప్రాజెక్టును కూడా లైన్‌లో పెట్టాడు. మాలీవుడ్ మూవీ ఆవేశం ఫేం జీతూ మాధవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం షూటింగ్ వచ్చే నెలలో షురూ కానుందని తాజా వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రంలో నజ్రియా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నస్లేన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సూర్య ఈ చిత్రంలోపవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. మలయాళం, తమిళ బైలింగ్వల్ మూవీగా రాబోతున్న ఈ చిత్రం కోసం జీతూమాధవన్ టీం లొకేషన్ వేటలో బిజీగా ఉంది. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించి అధికారిక ప్రకటన కూడా ఉండబోతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.సూర్య కొత్తగా లాంచ్ చేసిన ప్రొడక్షన్ హౌస్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా.. పూర్తి వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. మలయాళంలో యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఫహద్ ఫాసిల్ హీరోగా జీతూ మాధవన్ తెరకెక్కించిన ఆవేశం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. మరి జీతూ మాధవన్ సూర్యతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్.






## సింహాద్రి దర్శనానికి బాలయ్య –బోయపాటి!




హైదరాబాద్ టాలీవుడ్ కథానాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి శ్రీను కలిసి మంగళవారం ఉదయం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వీరితో పాటు చిత్ర నిర్మాత గోపీ అచంట కూడా ఉండడం విశేషం. బోయపాటి శ్రీను, బాలకృష్ణ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం అఖండ 2, అఖండ చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ విజయవంతం కావాలని చిత్రబృందం సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకుంది. అంతకుముందు బాలయ్య కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం అందించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలను చిత్రబృందం ఎక్స్ వేదికగా విడుదల చేసింది.

## ఓటీటీలోకి ధ్రువ్ విక్రమ్ 'బైసన్'..




హైదరాబాద్: కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ నటించిన స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'బైసన్' ఈ సినిమాకు మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించగా.. గత నెల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. థియేటర్‌లో సూపర్ హిట్‌ను అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం నవంబర్ 21 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ఈ సినిమా ఒకేసారి అందుబాటులోకి రాబోతుంది. ధ్రువ్ విక్రమ్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించగా. పశుపతి, రజిషా విజయన్, అమీర్ తదితరులు కీలకపాత్రలు పోషించారు.

## రణ్‌వీర్ 'ధురంధర్' ట్రైలర్




హైదరాబాద్ బాలీవుడ్ స్టార్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ధురంధర్' . ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ట్రైలర్ చూస్తుంటే రణ్‌వీర్ సింగ్ ఇందులో రా ఏజెంట్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. స్పైగా పాకిస్తాన్‌కి వెళ్లిన రణ్‌వీర్ సింగ్ జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ. ఫుల్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం ఈ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com